# అల్ ఈద్

[ తెలుగు – Telugu –تلغو ]

షేఖ్ సాలెహ్ అల్ మునజ్జిద్

**అనువాదం :** ముహమ్మద్ కరీముల్లాహ్

**రివ్యూ :** షేఖ్ నజీర్ అహ్మద్

2012 - 1433

IslamHouse.com

# ﴿ العيد ﴾

« باللغة تلغو »

شيخ صالح المنجّد

ترجمة: محمد كريم الله

مراجعة: شيخ نذير أحمد

2012 - 1433

IslamHouse.com

# అల్ ఈద్ (పండుగ దినము)

## ఆచారాలు మరియు ఇస్లామీయ ధర్మాదేశాలు

అల్ హమ్దులిల్లాహి రబ్బిల్ ఆలమీన్ వస్సలాతు వస్సలాము అలా రసూలుల్లాహి, వ ఆలా ఆలెహి, వ అస్హాబిహి వసల్లమ్. సకల స్తోత్రములు సర్వలోకాల అధిపతి అయిన అల్లాహ్ కే, మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై, ఆయన కుటుంబంపై, ఆయన సహచరులపై అనేక దీవెనలు కురిపించుగాక.

'ఈద్' □ ఒక అరబీ భాషా పదం. ఇది మాటి మాటికీ మరలి వచ్చే మరియు మళ్ళా మళ్ళా తిరిగి వచ్చే అలవాట్లను సూచిస్తుంది. ప్రతి మతంలోను అంటే దివ్యవాణులపై ఆధార పడి ఉన్న ఏకదైవారాధనా మతాలలోనే కాకుండా బహుదైవారాధనా మతాలలో కూడా కనబడే చిహ్నాలివి. ఎందుకంటే పండుగలు జరుపుకోవడమనేది మానవ స్వభావంలో సహజంగా పాదుకుని ఉన్న ఒక భాగం. ఒక చోట చేరి, తమ సంతోషాన్ని మరియు ఉల్లాసాన్ని వ్యక్తం చేసే విధంగా పండుగలు జరుపుకొనుట కొరకు ప్రత్యేక సందర్భాలు ఉండాలని ప్రజలందరి కోరిక.

ముస్లిమేతరుల పండుగలు నూతన సంవత్సర ఆరంభం, వ్యవసాయ సంవత్సర ఆరంభం, వాతావరణ మార్పు, ఒక దేశం ఏర్పడటం, ఒక రాజు అధికారం చేపట్టడం మొదలైన ప్రాపంచిక

విషయాలలో దేనితోనైనా ముడి పడి ఉండవచ్చు. అలాగే కేవలం యూదులు మరియు క్రైస్తవులకు మాత్రమే చెందిన 'జీసస్ కొరకు స్వర్గం నుండి ఆహారం పంపబడిందని విశ్వసించే' గురువారం పండుగ, క్రిస్టమస్, నూతన సంవత్సర ఆరంభం, కృతజ్ఞతలు తెలుపుకునే పండుగ మరియు బహుమతులు ఇచ్చి పుచ్చుకునే సెలవులు ... మొదలైన ధార్మిక సంఘటనలతో వాటి సంబంధం ఉండవచ్చు. నేడు ఈ పండుగలన్నింటినీ మొత్తం యూరోపు మరియు ఉత్తర అమెరికా దేశాలలోనే గాక, క్రైస్తవ ధర్మం అధికారిక ధర్మం కాకపోయినా దాని ప్రభావం అధికంగా ఉన్న ఇతర దేశాలలోనూ జరుపు కుంటున్నారు. పేరుకు ముస్లింలైన కొందరు ప్రజలు కూడా తమలోని అజ్ఞానం లేక కపటత్వం కారణంగా ఈ సెలవు దినాలలో వారితో చేరటం మనకు కనబడ వచ్చు.

అగ్నిపూజారులైన జొరాష్టియన్లకు కూడా మహర్ జాన్, నౌరుజ్ మొదలైన పేర్లతో వారి స్వంత పండుగలున్నాయి.

అలాగే బాతినీలకు[1] కూడా వారి స్వంత పండుగలున్నాయి. ఉదాహరణకు ఈద్ అల్ గదీర్ పండుగ. ప్రవక్త సల్లల్లాహు అలైహి

[1]. బాతినీలు: కేవలం కొందరు ప్రత్యేక గురువులు మాత్రమే గ్రహించే గుప్తమైన అర్థాలను ఖుర్ఆన్ కలిగి ఉందనే నమ్మకం పై ఆధారపడి ఉన్న ప్రతి వర్గాన్ని సూచించే ఒక జనరల్ పదమిది. ఇక్కడ గ్రంథకర్త ఈ పదాన్ని షియాలను ఉద్దేశించి పేర్కొని ఉండవచ్చు (ఎడిటర్)

వసల్లం ఈ పండుగ దినమున అలీ రదియల్లాహు అన్హుకు మరియు ఆ తర్వాత ౧౨ ఇమాములకు ఖిలాఫత్ ఇచ్చారని వారు దావా చేస్తారు.

## ముస్లింల పండుగలు విలక్షణమైనవి

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశం,

"ప్రతి జాతికి వాటి స్వంత పండుగలున్నాయి, మరియు ఇది మీ పండుగ"[2]

... ఈ రెండు పండుగలు కేవలం ముస్లింల కొరకు మాత్రమే ప్రత్యేకించబడ్డాయని, అవిశ్వాసుల మరియు బహుదైవారాధకుల కొరకు ప్రత్యేకించబడిన విందు భోజనాలు, దుస్తులు, దీపోత్సవాలు లేక వారి పండుగలలోని ఆరాధనా రీతులను అనుకరించే అనుమతి ముస్లింలకు లేదని పైహదీథు సూచిస్తున్నది. ఈ ముస్లిమేతరుల పండుగలలో మన పిల్లలు పాల్గొనకూడదు, పండుగ అలంకరణలు చేసుకోకూడదు, అవిశ్వాసులతో వారి పండుగలలో పాలుపంచుకోకూడదు. ముస్లిమేతరుల పండుగలు మరియు నూతనంగా కల్పించబడిన పండుగలన్నీ ముస్లిం కొరకు నిషేధించబడినవి. ఉదా స్వతంత్ర దినోత్సవాలు, ఉద్యమాల వార్షికోత్సవాలు, చెట్ల పండుగలు, పట్టాభిషేక దినోత్సవాలు, జన్మదినోత్సవాలు, కార్మిక దినోత్సవాలు, నైలు

2 . అల్ బుఖారీ మరియు ముస్లిం హదీథు గ్రంథాలు

ఉత్సవాలు, షిమ్ముల్ నసీమ్ (ఈజిప్టు దేశస్థుల వసంత ఋతువు) ఉత్సవాలు మరియు అల్ మౌలూద్ అన్నబవీ (ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదినోత్సవం) ఉత్సవాలు ...

ముస్లింల కొరకు ఈదుల్ ఫిత్ర్ మరియు ఈదుల్ అద్హా పండుగలు తప్ప, వేరే పండుగలు లేవనటానికి ఆధారం, అనస్ రదియల్లాహు అన్హు ఉల్లేఖించిన ఈ హదీథు: "రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మదీనా చేరుకున్నాక, ఆటపాటల  వినోద క్రీడల కోసం ప్రజల వద్ద రెండు ఉత్సవ దినాలు ఉండేవని ఆయనకు తెలిసింది. అపుడు ఆయనిలా అడిగారు, 'ఈ రెండు దినాలు ఏమిటి?'. దానికి వారిలా జవాబిచ్చారు, 'అజ్ఞానకాలంలో మేము ఈ రెండు దినాలలో ఆటలు ఆడేవారం మరియు ఉత్సవం జరుపుకునేవారం.' అది విని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో ఇలా పలికారు, 'వాటి కంటే ఉత్తమమైన ఈదుల్ అద్హా మరియు ఈదుల్ ఫిత్ర్ లను అల్లాహ్ మీకు ప్రసాదించాడు.' "[3]

ఈ రెండు పండుగలు అల్లాహ్ యొక్క చిహ్నాలు మరియు సూచనలలోనివి. వీటిని మనం తప్పకుండా జరుపుకోవాలి. అంతేగాక వీటి వెనుక నున్న ఉద్దేశాలు మరియు వివేకాలను గ్రహించటానికి ప్రయత్నించాలి.

---

[3] . సునన్ అబీ దావూద్ ౧౧౩౪

ఇక ఈ రెండు పండుగలకు సంబంధించిన కొన్ని ఇస్లామీయ షరిఅహ్ ధర్మాదేశాలు మరియు ఆచార వ్యవహారాల గురించిన చర్చను మొదలు పెడదాము.

## 1. అహ్కాముల్ ఈద్ (ఈద్ ధర్మాదేశాలు)

### ఉపవాసం

ఈదుల్ ఫిత్ర్ (రమదాన్ పండుగ) మరియు ఈదుల్ అద్హ (బక్రీద్ పండుగ) దినాలలో ఉపవాసం ఉండటాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిషేధించారనే అబూ సయీద్ అల్ ఖుద్రీ రదియల్లాహు అన్హు ఉల్లేఖించిన హదీథు[4] ఆధారంగా ఈ రెండు పండుగ దినాలలో ఉపవాసం పాటించడం నిషేధించబడింది అంటే హరామ్ చేయబడింది.

### పండుగ నమాజుల గురించి ఇస్లామీయ ధర్మాదేశం ఏమిటి

పండుగ నమాజులు తప్పని సరి (వాజిబ్) అని కొందరు పండితుల అభిప్రాయం. హనఫీ పండితుల మరియు షేఖుల్ ఇస్లాం ఇబ్నె తైమియా రహిమహుల్లాహ్ అభిప్రాయం కూడా ఇదే. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎల్లప్పుడూ ఈద్ నమాజులు చేసేవారని, ఏనాడూ అంటే కనీసం ఒక్కసారి కూడా వాటిని నిర్లక్ష్యం చేయలేదని వారు తెలిపారు. క్రింది ఆయతును వారు దీనికి సాక్ష్యంగా పేర్కొంటారు –

﴿ فَصَلِّ لِرَبِّكَ وَٱنۡحَرۡ ۝٢ ﴾ [الكوثر: ٢]

---

[4]. ముస్లిం హదీథు గ్రంథం ౮౨౭

“కాబట్టి నీ ప్రభువు కొరకు నమాజు చేయి మరియు ఖుర్బానీ సమర్పించు” 108:2

... అంటే ఈద్ నమాజు మరియు దాని తర్వాత చేసే ఖుర్బానీ. ఇది ఒక ధర్మాదేశం. ఈద్ నమాజులలో పాల్గొనుట కొరకు మహిళలను కూడా తప్పకుండా తీసుకురావాలని, (ఈద్ నమాజులో పాల్గొనుట కొరకు) తన వద్ద బురఖా లేని స్త్రీ, తన సోదరి నుండి దానిని అరువుగా తీసుకోవాలని ప్రవక్త సల్లల్లాహు అలైహి వస్లలం ఆదేశించారనేది మరొక వాస్తవం. ఈద్ నమాజు ఫర్ద్ కిఫాయా తరగతికి చెందినదని (సమాజంలోని కొందరు పాల్గొంటే చాలనే తరగతి) మరికొందరు పండితుల అభిప్రాయం.[5]. హంబలీ పండితుల అభిప్రాయమూ ఇదే. ఈద్ నమాజు సున్నతుల్ ముఅక్కదహ్ (అధిక ప్రాధాన్యతతో కూడిన సున్నత్) అని మూడో బృందం యొక్క అభిప్రాయం. మాలికీ మరియు షాఫయీ పండితుల అభిప్రాయం ఇదే. రోజువారీ ఐదు నమాజులను తప్ప మరే ఇతర నమాజులనూ అల్లాహ్ తన దాసులపై తప్పని సరి చేయలేదనే పల్లెవాని హదీథును వారు తమ అభిప్రాయానికి ఆధారంగా చూపుతారు. కాబట్టి ఈద్ నమాజులలో పాల్గొనుట కొరకు ముస్లింలు ఆసక్తి చూపవలెను – ఎందుకంటే ఈద్ నమాజు తప్పనిసరి (వాజిబ్) అనే అభిప్రాయం బలమైన సాక్ష్యాధారాలపై ఆధారపడి ఉంది.

---

[5]. ఫర్ద్ కిఫాయాహ్: సామాజిక విధి. కేవలం కొందరు వ్యక్తులు ఆ ఆచరణలో పాల్గొనడం ద్వారా ఇతరులు దానిలో పాల్గొనని పాపం నుండి విముక్తి గావించబడతారు.

ఈద్ నమాజులలో పాల్గొడం ద్వారా లభించే శుభాలు, దీవెనలు మరియు పుణ్యాలు, అలా పాల్గొనడం ద్వారా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సున్నతును అనుసరిస్తున్నామనే వాస్తవం ... మొదలైనవి చాలు మనకు తగినంత ప్రేరణ నివ్వడానికి.

## ఈద్ నమాజుల గురించిన ఆవశ్యక విషయాలు మరియు నమాజు సమయం

అఖామతు పలుకబడాలి మరియు ఈద్ నమాజు సామూహికంగా జరగాలి  అనేవి ఈద్ నమాజు కొరకు అవసరమైన షరతులని హనఫీ మరియు హంబలీ వర్గాలకు చెందిన కొందరు పండితుల అభిప్రాయం. ఖుత్బా, తప్పని సరిగా పాల్గొనటం నుండి సడలింపునిచ్చే వాటిని వదిలి, జుమా నమాజు కొరకు వర్తించే షరతులే ఈద్ నమాజుకు కూడా వర్తిస్తాయని వారిలో మరికొందరి అభిప్రాయం. ప్రత్యక్షంగా కంటిచూపుతో చూస్తున్నపుడు, ఈటె (బల్లెం) పొడువంత ఎత్తుకు సూర్యుడు ఉదయించిన తర్వాత ఈద్ నమాజు సమయం ప్రారంభమవుతుందని మరియు మిట్టమధ్యాహ్న సమయం వరకు అది కొనసాగుతుందని మెజారిటీ పండితులు తెలిపారు.

## ఈద్ నమాజు పద్ధతి

ఉమర్ రదియల్లాహు అన్హు ఇలా పలికారు:

“ఈద్ (అల్ ఫిత్ర్) మరియు అల్ అద్హా నమాజులో రెండు రకాతులుంటాయి – అవి ఖస్ర్ కాదు (తగ్గించబడలేదు). ఇది మీ ప్రవక్త పలుకులను అనుసరించి ఉన్నది మరియు అసత్యం పలికేవాడు నాశనమవుతాడు.”[6]

అబూ సయీద్ (రదియల్లాహు అన్హు) ఇలా ఉల్లేఖించారు:

“ఈదుల్ ఫిత్ర్ మరియు ఈదుల్ అద్హా పండుగ దినాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈద్ నమాజు ప్రాంతాన్ని చేరటం కొరకు బయటికి వచ్చేవారు. మరియు (అక్కడ) ఆయన చేసే మొట్టమొదటి పని (ఈద్) నమాజు.”[7]

మొదటి రకాతులో ఏడు సార్లు తక్బీర్ రిపీట్ చేయబడింది మరియు రెండవ రకాతులో ఐదు సార్లు, ప్రతి రకాతులో ఆ తర్వాత ఖుర్ఆన్ పఠించబడింది.

ఆయెషా రదియల్లాహు అన్హా ఉల్లేఖన ప్రకారం – ‘ఈదుల్ ఫిత్ర్ మరియు ఈదుల్ అద్హా నమాజుల మొదటి రకాతులో ఏడు తక్బీర్లు

---

[6]. ఇర్వా అల్ గలీల్, ప్రామాణికమైనదిగా అల్ బానీ ప్రకటించారు (ఎడిటర్)

[7] . అల్ బుఖారీ (ఎడిటర్)

మరియు రెండవ రకాతులో ఐదు తక్బీర్లు – రుకూలో వెళ్ళేటపుడు పలికే తక్బీరు కాకుండా'[8].

ఒకవేళ ఎవరైనా వ్యక్తి ఈ అదనపు తక్బీరులు పలికే సమయంలో నమాజులో చేరితే, అతను ఇమాంతో పాటు అల్లాహు అక్బర్ అని పలుక వలెను, ఏపైననా అదనపు తక్బీరులు తప్పిపోతే, వాటిని అతను పూర్తి చేయవలసిన అవసరం లేదు, ఎందుకంటే అవి సున్నతు తక్బీరులు – తప్పని సరి(వాజిబ్) తక్బీరులు కావు. ఇక అదనపు తక్బీరుల మధ్య ఏమి పలకాలనే విషయం గురించి, ఇబ్నె మస్ఊద్, హుదైఫహ్ మరియు అబూ మూసా రదియల్లాహు అన్హుమ్ లు మస్జిదులో ఉన్నపుడు వలీద్ ఇబ్నె ఉఖబహ్ మస్జిదులో ప్రవేశించి ఇలా పలికారని ఇబ్రాహీం నుండి హమ్మాద్ ఇబ్నె సలమహ్ ఉల్లేఖించారు – "ఈద్ ఇక్కడ ఉంది. నేనేమి చేయాలి?" ఇబ్నె మస్ఊద్ (ర) ఇలా జవాబిచ్చారు: "అల్లాహు అక్బర్ అని పలుకు, అల్లాహ్ ను స్తుతించు మరియు అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలుపు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పై దీవెనలు పంపు మరియు దుఆ చేయి, ఆ తర్వాత అల్లాహు అక్బర్ అని పలుకు, అల్లాహ్ ను స్తుతించు

[8] . అబూ దాఊద్ హదీథు గ్రంథం; కొన్ని ఉల్లేఖకుల పరంపరల (ఇస్నాద్ ల) కారణంగా ఇది సహీహ్.

మరియు అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలుపు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పై దీవెనలు పంపు .... ”[9].

## ఈద్ నమాజులలోని ఖుర్ఆన్ పఠనం

ఈద్ నమాజులలో ఇమాం సూరహ్ అల్ ఖాఫ్ (౫౦వ సూరహ్) మరియు ఇఖ్తరబాత్ అల్ సఆహ్ (అల్ ఖమర్, ౫౪వ సూరహ్) పఠంచడం ఉత్తమం (ముస్తహబ్). సహీహ్ ముస్లింలో నమోదు చేయబడిన దాని ప్రకారం, అబూ వాఖిద్ అల్ లైథి (ర) ను ఉమర్ బిన్ ఖత్తాబ్ రదియల్లాహు అన్హు ఇలా అడిగారు,

“ఈదుల్ అద్హా మరియు అల్ ఫిత్ర్ (నమాజుల) లలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏమి పఠించేవారు?” ఆతనిలా జవాబిచ్చారు, “అల్ ఖాఫ్ వల్ ఖుర్ఆన్ అల్ మజీద్ (సూరహ్ ఖాఫ్ ౫౦) మరియు ఇఖ్తరబాత్ అల్ సఆహ్ వన్ ఖఖ్ఖ అల్ ఖమర్ (సూరహ్ ౫౪) పఠించేవారు.”

జుమా నమాజులలో పఠించినట్లుగా, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సూరహ్ అల్ ఆల్ (౮౭వ సూరహ్) మరియు సూరహ్ అల్ ఖాషియహ్

---

9 . అత్తబరానీ నమోదు. ఇర్వా మరియు ఇతర గ్రంథాలలో కూడా పేర్కొనబడిన ఒక సహీహ్ హదీథు ఇది.

(౮౮వ సూరహ్) పఠించేవారని అనేక ఉల్లేఖనలలో సూచించబడింది. అల్ నోమాన్ ఇబ్నె బషీర్ ఇలా తెలిపారు:

"రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రెండు ఈదులలో మరియు శుక్రవారాలలో 'సబ్బిహిస్మ రబ్బికల్ ఆలా' (సూరహ్ అల్ ఆలా ౮౭) మరియు 'హల్ అతాక హథీథుల్ గాషియహ్ (సూరహ్ అల్ గాషియహ్ ౮౮) పఠించేవారు.' "[10]

సమురహ్ ఇలా పలికారు:

"రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రెండు ఈదులలో 'సబ్బిహిస్మ రబ్బికల్ ఆలా' (సూరహ్ అల్ ఆలా ౮౭) మరియు 'హల్ అతాక హథీథుల్ గాషియహ్ (సూరహ్ అల్ గాషియహ్ ౮౮) పఠించేవారు.' "[11]

## ఈద్ నమాజు కంటే ముందే ఖుత్బహ్ ప్రసంగం

ఈద్ కు సంబంధించిన ధర్మాదేశాలలో మరో ధర్మాదేశం ఏమిటంటే ఖుత్బహ్ ప్రసంగం కంటే ముందే ఈద్ నమాజు చేయాలి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈద్ రోజున ఖుత్బహ్ ప్రసంగం కంటే

---

[10]. సహీహ్ ముస్లిం ౮౭౮

[11]. అహ్మద్ మరియు ఇతరులు; ఇది సహీహ్ హదీథ్. అల్ ఇర్వా, 3/116

ముందే ఈద్ నమాజు పూర్తి చేసి, ఆ తర్వాత ఖుత్బహ్ ఇచ్చారనే సాక్ష్యాన్ని తెలుపుతున్న ఇబ్నె అబ్బాస్ రదియల్లాహు అన్హు హదీథు, ముస్నద్ అహ్మద్ లో నమోదు చేయబడి ఉంది.[12]

ఈద్ నమాజు తర్వాత ఖుత్బహ్ ప్రసంగం చేసినట్లు అబూ సయీద్ అల్ ఖుద్రీ రదియల్లాహు అన్హు ఉల్లేఖించిన ఈ హదీథు సూచిస్తున్నది. "అల్ ఫిత్ర్ మరియు అల్ అధ్హా దినమున ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం (ఈద్) నమాజు చేసే స్థలానికి చేరుకున్న తర్వాత మొట్టమొదట ఆయన చేసే పని నమాజు చేయటం. ఆ తర్వాత ఆయన ఇంకా పంక్తులలోనే కూర్చుని ఉన్న ప్రజలకు అభిముఖంగా నిలబడి, వారికి ఉపదేశము మరియు ఆదేశము ఇచ్చేవారు. ఒకవేళ ఆయన ఏదైనా దండయాత్ర చేయదలిస్తే, దాని గురించి నిర్ణయించేవారు లేదా ఒకవేళ ఆయన ఏదైనా ఆదేశాన్ని జారీ చేయదలిస్తే, దానిని జారీ చేసేవారు." ఇంకా అబూ సయీద్ (ర) ఇలా పలికారు: "మదీనాకు గవర్నరుగా ఉన్న మర్వాన్ తో పాటు నేను ఈద్ అల్ అధ్హా లేక ఫిత్ర్ దినమున (ఈద్) నమాజు కొరకు బయటకు వచ్చే వరకు ప్రజలు ఇలాగే చేయటాన్నే కొనసాగించారు. మేము (ఈద్) నమాజు స్థలం చేరుకున్నపుడు, కథీర్ ఇబ్నె అల్ సల్త్ నిర్మించిన ప్రసంగ వేదికను (మెంబరును) మేము చూసాము. నమాజు కంటే ముందే మర్వాన్

[12] . ముస్నద్ అహ్మద్, ౧౯౦౫. ఈ హదీథు సహీహైన్ లో కూడా నమోదు చేయబడి ఉంది.

మెంబరుపై ఎక్కాలని ప్రయత్నించగా, నేను అతని పైగుడ్డను పట్టుకుని లాగాను. బదులుగా అతను నా పైబట్టను పట్టుకుని లాగాడు. ఆ తర్వాత మెంబరుపైకి వెళ్ళి, (ఈద్) నమాజు కంటే ముందే ఖుత్బహ్ ప్రసంగం ఇచ్చాడు. 'అల్లాహ్ సాక్షిగా, నీవు దీనిని మార్చేశావు' అని నేననగా, అతను 'ఓ అబూ సయీద్, నీవు ఎరిగిన దానికి కాలం చెల్లింది.' అని అన్నాడు. అపుడు నేనిలా అన్నాను, 'అల్లాహ్ సాక్షిగా, నేను ఎరగని దానికంటే నేను ఎరిగినదే ఉత్తమం.' దానికి అతను ఇలా అన్నాడు, 'నమాజు తర్వాత ప్రజలు కూర్చోరు. కాబట్టి మేము దానిని (ఖుత్బహ్ ప్రసంగాన్ని) నమాజు కంటే ముందే చేసాము' "[13]

ఖుత్బహ్ ప్రసంగం జరుగుతున్న సమయంలో ఎవరైనా అక్కడి నుండి వెళ్ళాలను కుంటే, ఆలా వెళ్ళటం అనుమతించబడింది[14]. అబ్దుల్లాహ్ ఇబ్నె అల్ సాయిబ్ ఇలా పలికారు:

---

[13] . అల్ బుఖారీ, ౯౫౬

[14] . ఈరోజుల్లో ఖుత్బహ్ ప్రసంగ సమయంలో మనం చూస్తున్నది అంటే ప్రజలు తమలో మాట్లాడుకుంటూ, దారిలో ఆలింగనం చేసుకుంటూ ఆ స్థలాన్ని వదిలి వెళ్ళటమనేది ఖచ్చితంగా ఘోరపాపమే. ఇమాం ఖుత్బహ్ ప్రసంగం చేస్తుండగా, అనేకులు ఇతరులతో పిచ్చాపాటీ మాట్లాడుకుంటూ ఉండటం కూడా మనకు కనబడుతుంది. ఎవరైతే ఖుత్బహ్ ప్రసంగాన్ని వదిలి బయటకు వెళ్ళాలనుకుంటారో, అలాంటి వారు ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా నిశ్శబ్దంగా, త్వరత్వరగా ఆ స్థలాన్ని వదిలి వెళ్ళిపోవాలి. (ఎడిటర్)

“నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు ఈద్ లో పాల్గొన్నాను. ఆయన నమాజు పూర్తి చేసిన తర్వాత, ఇలా పలికారు: ‘మేము ఖుత్బహ్ ప్రసంగం ఇవ్వబోతున్నాము. కాబట్టి ఎవడైతే కూర్చోవాలను కుంటున్నాడో (కూర్చుని వినాలనుకుంటున్నాడో), ఆతను కూర్చోవాలి మరియు ఎవడైతే వెళ్ళాలను కుంటున్నాడో, అతనిని వెళ్ళనివ్వండి.’ ”[15]

## నమాజు ఆలస్యము చేయకపోవటం

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సహచరులైన అబ్దుల్లాహ్ ఇబ్నె బిస్ర్ (ర), ప్రజలతో కలిసి ఫిత్ర్ లేక అల్ అద్హా దినమున (ఈద్ నమాజు కొరకు) బయటకు వెళ్ళారు. అపుడు ఇమాం చాలా ఆలస్యంగా రావడంపై ఆయన అభ్యంతరం తెలుపుతూ, ఇలా పలికారు, “ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఈపాటికి మేము నమాజు పూర్తి చేసుకుని ఉండేవారము”

..... మరియు అది అల్ తస్బీహ్ యొక్క సమయం.[16]

---

15 . ఇర్వా అల గలీల్, 3/96.

16 . అల్ బుఖారీలోని ‘ముఅల్లఖ్ మజజూమ్’ హదీథులో నమోదైనది

## ఈద్ నమాజు స్థలంలో నఫిల్ నమాజులు

“ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈద్ దినమున (ఊరి) బయటికి వచ్చి, రెండు రకాతుల నమాజు చేసేవారు, దాని కంటే ముందు లేదా దాని తర్వాత ఏమీ ఉండేది కాదు”అనే ఇబ్నె అబ్బాస్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన ఆధారంగా ఈద్ నమాజుకు ముందు లేక ఈద్ నమాజు తర్వాత ఎలాంటి నఫిల్ నమాజులూ చేయకూడదు.

ఒకవేళ ఈద్గాహ్ స్థలంలో నమాజు చేసినా లేక బహిరంగ స్థలంలో నమాజు చేసినా ఇదే పద్ధతిలో చేయాలి. ఒకవేళ ఏదైనా మస్జిదులో ఈద్ నమాజు చేస్తున్నట్లయితే, మస్జిదులో కూర్చోక ముందు వారు రెండు రకాతుల తహియ్యతుల్ మస్జిద్ నమాజు చేయాల్సి ఉంటుంది.

## మరుసటి రోజు వరకు ఈద్ గురించి తెలియక పోవటం

అన్సారులలోని తన తండ్రి తోడబుట్టిన వారి తరుఫు నుండి అబూ ఉమైర్ ఇబ్నె అనస్ (ర) ఇలా ఉల్లేఖించారు:

“అపుడు మేఘాలు కమ్ముకుని ఉన్నాయి. అందువలన మేము షవ్వాల్ మాసపు నెలవంక చూడలేకపోయాము. మామూలుగా ఆరోజు కూడా మేము ఉపవాసం మొదలు పెట్టాము. ఆ దినం అంతమవుతుండగా ఒక యాత్రికుల సమూహం వచ్చి, క్రితం రోజున తాము షవ్వాల్ మాసపు నెలవంకను చూసినట్లుగా వారు ప్రవక్త

సల్లల్లాహు అలైహి వసల్లంతో చెప్పారు. అపుడు ఆయన ప్రజలను 'ఉపవాసం ఆపి వేయమని' ఆదేశించారు. మరుసటి రోజున వారు ఈద్ నమాజు కొరకు బయటికి (ఈద్గాహ్ కు) వెళ్ళారు."[17]

ఒకవేళ ఎవరికైనా ఈద్ నమాజు తప్పిపోతే, బదులుగా అతను రెండు రకాతుల నమాజు చేయ వచ్చనేది అన్నింటి కంటే సరైన అభిప్రాయం.

## ఈద్ నమాజులలో మహిళలు పాల్గొనటం

హఫ్సా రదియల్లాహు అన్హా ఇలా ఉల్లేఖించారు:

"ఇంకా రజస్వల కాని బాలికలను మేము ఈద్ నమాజులలో పాల్గొనకుండా ఆపే వారము. అపుడు ఒక మహిళ వచ్చి, బనూ ఖలఫ్ కోట వద్ద నివసిస్తూ, తన సోదరి గురించి మాతో చెప్పింది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెంట పన్నెండు దండయాత్రలలో ఆమె సోదరి భర్త పాల్గొన్నారని చెబుతూ ఇలా పలికింది, 'నా సోదరి పన్నెండింటిలో అతనితో పాటు ఉంది.' తర్వాత ఆమె ఇలా అన్నది, 'మేము గాయపడిన వారికి చికిత్స చేసేవారము మరియు రోగుల బాగోగులు చూసేవారము. ఒకవేళ తన వద్ద జిల్బాబ్ (బురఖా) లేకపోయినా, బయటకు (ఈద్ నమాజు కొరకు ఈద్గాహ్ కు) వెళ్ళటంలో తను ఏమైనా తప్పు చేసినట్లవుతుందా' అని నా సోదరి ప్రవక్త

---

[17] . ఇది ఐదింటిలో నమోదు చేయబడింది. ఇది సహీహ్; అల్ ఇర్వా, 3/102.

సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రశ్నించగా, ఆయనిలా జవాబిచ్చారు, 'ఆమె స్నేహితురాలు ఆమెకు జిల్బాబ్ (బురఖా) ఇచ్చేలా చూడాలి. తద్వారా ఆమె ఈద్ దినం యొక్క అనుగ్రహాలను మరియు ముస్లింల సమూహాన్ని చూడగలుగుతుంది.' ఉమ్మె అతియ్యహ్ వచ్చినపుడు నేను ఆమెతో ఇలా ప్రశ్నించాను, 'నీవు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి (ఇలా పలకటం) విన్నావా?' దానికి ఆమె ఇలా బదులు పలికింది, 'నా తండ్రి ఆయన కొరకు బలి అయిపోవుగాక'[18] □ *మరియు 'నా తండ్రి ఆయన కొరకు బలి అయిపోవుగాక' అని పలుక కుండా ఆమె ఎన్నడూ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పేరు పేర్కొనలేదు* – 'ఆయన 'బాలికలను బయటికి తీసుకు రావాలని మరియు ఏకాంతంలో ఉండేలా కట్టుదిట్టం చేసిన వారినీ, ఏకాంతంలో ఉండేలా కట్టుదిట్టం చేసిన బాలికలను, ఋతుస్రావంలో ఉన్న మహిళలను కూడా. తద్వారా వారు ఈద్ దీవెనలను మరియు విశ్వాసుల సమూహాలను చూడగలరు. అయితే ఋతుస్రావంలో ఉన్న మహిళలను నమాజు స్థలానికి దూరంగా ఉంచాలి.' "[19]

---

[18] . ఈ వాక్యాన్ని ఉన్నదున్నట్లుగా అంటే మాటకు మాటకు మాటగా తీసుకోకూడదు. దీని అసలు అర్థం □ తన తండ్రి కంటే ఆమెకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనేక రెట్లు విలువైనవారు. (ఎడిటర్)

[19] . సహీహ్ అల్ బుఖారీ ౩౨౪

‘బాలికలు, కన్యలు’ అంటే యౌవనానికి చేరుకున్న వారు లేక ఆ వయస్సుకు దగ్గరలో ఉన్నవారు లేక పెళ్ళి వయస్సుకు చేరుకున్న వారు లేక తమ కుటుంబం దృష్టిలో చాలా విలువైన వారు లేక చిన్న చిన్న పనులు చేయకుండా మినహాయింపు ఇవ్వబడిన వారు. ఇస్లాం యొక్క మొదటి తరం తర్వాత పుట్టిన దుష్ప్రవర్తన మరియు దుర్నీతి నుండి ఈ బాలికలను, యువతులను బయటికి వెళ్ళకుండా ఏకాంతంలో ఉంచేవారని కనబడుతున్నది; కానీ, సహాబా దానిని ఆమోదించలేదు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో వలే తమ కాలంలో కూడా ఈ ధర్మాదేశాన్ని అలాగే  తు.చ. తప్పక అనుసరించాలని వారు భావించారు.

‘నా సోదరి ఆయనతో పాటు ఉంది’ అనే పలుకులలో, ఏదో తప్పి పోయినట్లున్నది. బహుశా, ‘... ఆ మహిళ చెప్పింది’ అనే పదాలు తప్పి పోయి ఉండవచ్చు. (ఇది అనువాదంలో కూడా ప్రతిబింబించింది...అనువాదకుడు)

‘తన జిల్బాబులు’ - ఆమె తన వద్ద అదనంగా నున్న మరియు తనకు అపుడు అవసరం లేని కొన్ని దుస్తులు అరువుగా ఇవ్వాలి.

‘ఏకాంతంలో’ - ఇంట్లో ఒక పరదా లాంటిది ఉండి, దాని వెనుక కన్యలు ఉండేవారమో.

‘ఋతుస్రావంలోని మహిళలు’ – హుయ్యద్, ఏకవచనం – హైద్ – ఇది రజస్వల అయ్యే వయస్సుకు చేరుకున్న యువతులను, నెలసరి పీరియడ్స్ లో ఉన్న మహిళలు మరియు రక్తస్రావం వలన అపరిశుద్ధ స్థితిలో ఉన్న స్త్రీలు కావచ్చు.

‘ఋతుస్రావంలోని మహిళలు నమాజు స్థలానికి దూరంగా ఉండవలెను’ – ఇబ్నె అల్ మునయ్యిర్ ఇలా అన్నారు: “వారిని నమాజు స్థలానికి దూరంగా ఎందుకు ఉంచాలంటే, నమాజు చేస్తున్న స్త్రీలతో పాటు నిలుచుంటే, వారు నమాజు చేయకుండా ఉన్నా, నమాజు అంటే గౌరవం లేనివారిలా లేక నిర్లక్ష్యంతో ఉండే వారిలా కనబడవచ్చు. కాబట్టి అలాంటి వాటికి వారు దూరంగా ఉంచడం మంచిది.”

రక్తస్రావ స్థితిలో ఉన్న మహిళలు ప్రార్థనా స్థలానికి ఎందుకు దూరంగా ఉండాలనే దానికి ఇవ్వబడిన కారణం ‘అనవసరంగా పురుషుల సమీపానికి మహిళలు రాకుండా ఉండాలని, తద్వారా వారు తమ రక్తస్రావం లేదా దాని దుర్వాసన వలన ఇతరుల ఏకాగ్రతలో భంగం కలిగించకుండా ఉండేలా ముందు జాగ్రత్త కోసమని’ చెప్పబడింది.

ప్రతి ఒక్కరూ ఈద్ నమాజులో పాల్గొనాలని, మంచి పనులలో మరియు ధర్మనిష్టాపరతలో ఒకరికొకరు తోడ్పడాలని ఈ హదీథు విజ్ఞప్తి చేస్తున్నది. మస్జిదులో వెళ్ళడం తప్పించి, రక్తస్రావ స్థితిలో ఉన్న మహిళలు అల్లాహ్ యొక్క ధ్యానాన్ని, సత్కార్యాలు జరిగే ప్రాంతాలకు

వెళ్ళడం అంటే ఇస్లామీయ జ్ఞానం నేర్చుకునేందుకు వెళ్ళడంలో వెనుకాడ కూడదు. జిల్బాబ్ (పరదా) ధరించకుండా మహిళలు బయటికి వెళ్ళకూడదని ఈ హదీథు సూచిస్తున్నది.

పరదాలో ఉండ వలసిన యువతులు మరియు మహిళలు తగిన కారణం లేకుండా బయటకు వెళ్ళకూడదని ఈ హదీథు మనకు చెబుతున్నది. ఇంకా స్త్రీలు తమ జిల్బాబ్ (పరదా) తయారు చేసుకోవాలని, అవసరమైనతే అందుకొరకు ఇతరుల నుండి వస్త్రాన్ని బదులు తీసుకోవచ్చని కూడా బోధిస్తున్నది. అంతేగాక, ఈద్ నమాజు తప్పనిసరి (వాజిబ్) అని కూడా సూచిస్తున్నది.

తన కుటుంబీకులలో నుండి ఈద్ నమాజు కొరకు ఇబ్నె ఉమర్ రదియల్లాహు అన్హుమా తనకు వీలున్నంత మందిని తీసుకువెళ్ళేవారని ఇబ్నె అబీ షెయిబాహ్ ఉల్లేఖించారు.

మహిళలు ఈద్ పండుగ దిన వరాలను కళ్ళారా చూడటం, పెద్ద ఎత్తున గుమిగూడిన ముస్లింల సమూహాలను చూడటం, ఈ పండుగ దినం యొక్క అనుగ్రహాలను మరియు పవిత్రతను పంచుకోవటం మొదలైనవి ఈ ధర్మాదేశం నిర్దేశించబడటానికి కారణమని ఉమ్మె అతియహ్ హదీథు తెలుపుతున్నది.

ఉమ్మె అతియహ్ హదీథును పేర్కొన్న తర్వాత అత్తిర్మిథీ రహిమహుల్లాహ్ తన సునన్ లో ఇలా తెలిపారు:

“కొంత మంది పండితులు ఈ హదీథును పేర్కొంటూ, ఈద్ నమాజులలో పాల్గొనేందుకు మహిళలకు అనుమతి నిచ్చారు. మరికొందరు పండితులు తమ అయిష్టతను వ్యక్తం చేసారు. అబ్దుల్లాహ్ ఇబ్నె అల్ ముబారక్ ఇలా పలికారని నమోదు చేయబడింది: ‘ఈరోజుల్లో మహిళలు ఈద్ నమాజు కొరకు బయటికి వెళ్ళటాన్ని నేను ఇష్టపడను. ఒకవేళ ఎవరైనా స్త్రీ అలా వెళ్ళాలని పట్టుబడితే, ఆమె భర్త ఆమెకు తప్పకుండా అనుమతి నివ్వాలి. అయితే ఆమె మామూలు దుస్తులలో , అలంకరణలేమీ లేకుండా (పరదాలో) వెళ్ళాలి. ఒకవేళ అలంకరణ కోసం ఆమె పట్టుబడేట్లయితే, ఆమె బయటకు వెళ్ళకూడదు. ఇలాంటి స్థితిలో ఆమె బయటకు వెళ్ళకుండా ఆపే హక్కు భర్తకు ఉంది.’ ఆయెషా రదియల్లాహు అన్హా ఇలా ఉల్లేఖించారని నమోదు చేయబడింది: ‘(ఈరోజుల్లో) మహిళలకు ఏమైందో చూసి ఉంటే, బనీ ఇస్రాయీల్ మహిళలు ఆపబడినట్లుగా, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిని మస్జిదులకు వెళ్ళకుండా ఆపేసేవారు.’ తన కాలంలో మహిళలు ఈద్ నమాజు కొరకు బయటకు వెళ్ళటాన్ని సుఫ్యాన్ అత్తౌరీ ఇష్టపడేవారు కాదని పేర్కొనబడింది.”[20]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ప్రపంచాన్ని వదిలిన కొద్ది కాలం లోపలే పైన పేర్కొనబడిన హదీథులో ఉమ్మె అతియహ్ (ర) తన

[20] . అత్తిర్మిధీ, ౪౯౫.

ఫత్వాహ్ ఇచ్చారు మరియు సహాబాలలో ఎవ్వరూ దీనిని ఖండించలేదు. ఆయెషా రదియల్లాహు అన్హా యొక్క '(ఈరోజుల్లో) మహిళలకు ఏమైందో చూసి ఉంటే, బనీ ఇస్రాయీల్ మహిళలు ఆపబడినట్లుగా, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిని మస్జిదులకు వెళ్ళకుండా ఆపేసేవారు' అనే పలుకులు ఈ హదీథుకు విరుద్ధం కాదు (అయితే బయటకు వెళ్ళదలచిన మహిళలు ఇస్లామీయ ధర్మాదేశాలను అనుసరించి వెళ్ళవలసి ఉంది. పురుషుల వైపు చూడని లేక చూడబడని మహిళలకు, ఎవరి ఉనికైతే ఎలాంటి అవాంఛనీయ, అశ్లీల సంఘటనలకు దారి తీయదో అలాంటి మహిళలకు, వీధులలో మరియు మస్జిదులలో మగవారి భుజాలకు భుజాలు రాసుకుంటూ నడవని స్త్రీలకు (అంటే బయటకు రావటం వలన స్వయంగా తమకు లేక తమను చూచే పురుషులకు ఫిత్నాహ్ లేక చెడు ప్రేరణ కలిగించని విధంగా మెలిగే మహిళలు) మాత్రమే అనుమతి ఇవ్వటం మంచిది.

నమాజు కొరకు బయటకు వెళ్ళే స్త్రీలు 'పూర్తి హిజాబ్ లో ఉండేటట్లు' వారి మగవారు జాగ్రత్త పడవలెను. ఎందుకంటే తమ స్త్రీలను కాపాడే బాధ్యత పురుషులపై ఉంది. కాబట్టి మహిళలు ఎలాంటి అలంకరణలు లేకుండా, అత్తరు వంటి సుగంధద్రవ్యాలు పూసుకోకుండా, పూర్తి పరదాలో మాత్రమే బయటకు వెళ్ళాలి. రక్తస్రావ స్థితిలోని మహిళలు మస్జిదులోనికి లేక నమాజు స్థలంలోనికి రాకూడదు; అయితే ఖుత్బాహ్

ప్రసంగం వినపడే విధంగా వారు కారులో కూర్చోవచ్చు లేక నమాజు స్థలానికి కొంచెం దూరంగా కూర్చోవచ్చు.

## 2. ఆదాబ్ అల్ ఈద్ (ఈద్ ఆచారాలు)

### గుసుల్ (ఇస్లామీయ పద్ధతిలో తలస్నానం చేయుట)

నమాజు కొరకు వెళ్ళే ముందు గుసుల్ (ఇస్లామీయ పద్ధతిలో తలస్నానం) చేయటమనేది ఈద్ ఆచారాలలోని ఒక ఆచారం. అల్ ముపత్తహ్ మరియు మరో చోట నమోదు చేయబడిన సహీహ్ హదీథులో 'ఈదుల్ ఫిత్ర్ దినమున నమాజు స్థలానికి చేరుకోక ముందు అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ రదియల్లాహు అన్హుమా గుసుల్ చేసేవారని' పేర్కొనబడింది[21].

సయీద్ ఇబ్నె జుబైర్ (ర) ఇలా ఉల్లేఖించినట్లు నమోదు చేయబడింది:

"ఈద్ రోజున పాటించాల్సిన సున్నతులు మూడు: నడక (ఈద్ నమాజు స్థలానికి), గుసుల్ చేయటం మరియు (ఈద్ నమాజు కొరకు బయటకు రాక మునుపు) ఏదైనా తినటం"

సయీద్ ఇబ్నె జుబైర్ (ర) తెలిపినది ఇదే. ఆయన ఈ విషయాన్ని కొందరు సహాబాల నుండి నేర్చుకుని ఉండవచ్చు.

---

[21] . అల్ ముపత్తా ౪౨౮

ఈద్ నమాజు కంటే ముందు గుసుల్ చేయడం ముస్తహబ్ (ప్రోత్సహించబడిన చర్య) అని పండితులు అంగీకరించినట్లు అన్నవావీ (ర) తెలిపారు.

జుమా నమాజుకు వెళ్ళే ముందు మరియు ఇతర బహిరంగ సమావేశాలకు వెళ్ళే ముందు ఎందుకు గుసుల్ చేయాలో తెలిపే కారణాలే కాకుండా ఇంకా అనేక కారణాలు ఈద్ నమాజు కొరకు వెళ్ళే ముందు గుసుల్ చేయడానికి కూడా వర్తిస్తాయి.

## ఈద్ నమాజు కొరకు బయలు దేరకు ముందు ఏదైనా తినడం

ఎవరైనా ఈదుల్ ఫిత్ర్ పండుగ దినం రోజున కొన్ని ఖర్జూరపు పళ్ళు తినకుండా ఈద్ నమాజు స్థలాన్ని చేరుకోవడం కొరకు బయటికి రాకూడదు. ఎందుకంటే, అనస్ ఇబ్నె మాలిక్ (ర) ఉల్లేఖించిన హదీథులో ఇలా నమోదు చేయబడింది:

"రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈదుల్ ఫిత్ర్ ఉదయాన కొన్ని ఖర్జురపు పళ్ళు తినకుండా బయటికి వచ్చేవారు కాదు మరియు ఆయన బేసి సంఖ్యలో తినేవారు."[22]

[22] . అల్ బుఖారీ ౯౫౩

ఆ దినమున (ఈద్ నమాజు కొరకు బయలు దేరక ముందు) ఏదైనా తినడం ముస్తహబ్. ఎందుకంటే ఆ దినమున ఉపవాసం ఉండే అనుమతి మనకు లేదనే విషయాన్ని అది ధృవీకరిస్తుంది మరియు ఇక ఉపవాసాలు ముగిసి పోయాయని తేటతెల్లం చేస్తుంది. ఇలా చేయడమనేది ఉపవాసాలు కొనసాగించకుండా ప్రజలను ఆపటం కొరకని మరియు అల్లాహ్ యొక్క ఆదేశాన్ని ఆచరించేందుకు ఇది మరో అవకాశమని ఇబ్నె హజర్ (ర) వివరించారు.[23] ఒకవేళ ఎవరి వద్దనైనా ఖర్జూరపు పళ్ళు లేకపోతే, ఉపవాసం విరమించేందుకు అనుమతించబడిన ఏ ఆహార పదార్థాన్నైనా అతను తినవచ్చు. అయితే, ఈదుల్ అద్హా దినమున మాత్రం ఈద్ నమాజు పూర్తయ్యే వరకు ఏమీ తినకుండా ఉండటమనేది ముస్తహబ్ (ఉత్తమం), అంటే తను ఖుర్బానీ చేసిన పశువు నుండి ఏదైనా తినడం ముస్తహబ్.

## ఈద్ దినమున తక్బీర్ పలుకుట

ఈ దినమున చేయవలసిన అత్యున్నతమైన సున్నతులలో ఇది కూడా ఒకటి. ఎందుకంటే, ఖుర్ఆన్ లోని అల్లాహ్ ప్రకటన ఇలా ఉంది:

﴿ ...... وَلِتُكۡمِلُواْ ٱلۡعِدَّةَ وَلِتُكَبِّرُواْ ٱللَّهَ عَلَىٰ مَا هَدَىٰكُمۡ وَلَعَلَّكُمۡ تَشۡكُرُونَ ۝١٨٥ ﴾ [البقرة: ١٨٥]

23 . అల్ ఫత్ హ్ 2/446

“... విధిగా అదే సంఖ్య పూర్తి చేయాలి మరియు మీకు సన్మార్గం చూపినందుకు కృతజ్ఞతలు తెలపటానికి గాను, మీరు విధిగా అల్లాహ్ ను సుత్తించాలి” 2:185

అల్ వలీద్ ఇబ్నె ముస్లిం ఇలా పలికారు, “నేను ఔజాయీని మరియు మాలిక్ ఇబ్నె అనస్ లను ఈద్ దినమున తక్బీర్ బిగ్గరగా పలకటం గురించి ప్రశ్నించగా, వారు ‘అవును, ఈద్ దినమున ఇమాం బయటికి వచ్చే వరకు అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ అలా బిగ్గరగా పలికేవారు’ అని బదులిచ్చారు.”

అబూ అబ్దుర్రహ్మాన్ అల్ సులామీ ఇలా అన్నారు, “ఈదుల్ అద్హా దినము కంటే ఎక్కువ బిగ్గరగా వారు ఈదుల్ ఫిత్ర్ దినమున పలికేవారు.” వకీ ఇలా అన్నారు, “ అంటే తక్బీర్.”[24]

‘ఈదుల్ ఫిత్ర్ మరియు ఈదుల్ అద్హా దినమున ఇబ్నె ఉమర్ బయటికి వచ్చారు, ఈద్గాహ్ చేరుకునే వరకు ఆయన బిగ్గరగా తక్బీర్ పలకటానికి తన శాయశక్తులా శ్రమించారు, ఇమాం వచ్చే వరకు ఆయన తక్బీరును కొనసాగించే వారని’ అల్ దారఖుత్నీ మరియు ఇతరులు తెలిపారు.

---

24. ఇర్వా, 3/122

అల్ జుహ్రీ పలుకులను ప్రామాణిక పరంపరతో (సహీహ్ ఇస్నాద్ తో) ఇబ్నె అబీ షైబహ్ ఇలా తెలిపారు:

"ఈద్ దినమున ప్రజలు తమ ఇళ్ళ నుండి బయటికి వచ్చిన తర్వాత ఇద్గాహ్ చేరే వరకు మరియు ఇమాం బయటికి వచ్చే వరకు తక్బీర్ పలికేవారు. ఇమాం బయటికి వచ్చిన తర్వాత, ఇమాం తక్బీర్ పలికే వరకు వారు నిశ్శబ్దం అయిపోయేవారు, ఆ తర్వాత వారు కూడా తక్బీర్ పలికేవారు."[25]

ఇంటి నుండి ఈద్గాహ్ చేరే వరకు మరియు అక్కడ ఇమాం వచ్చే వరకు తక్బీర్ పలకటమనేది సలాఫ్ లలో అందరికీ తెలిసిన విషయమే. దీనిని ఇబ్నె అబీ షైబహ్, అబ్దుల్ రజాక్ మరియు సలాఫ్ ల బృందం నుండి 'అహ్కామ్ అల్ ఈదైన్' అనే తన పుస్తకంలో దీనిని పేర్కొన్న అల్ ఫిర్యాబీ మొదలైన అనేకమంది గ్రంథకర్తలు నమోదు చేసారు. ఉదాహరణకు – నాఫీ ఇబ్నె జుబైర్ తక్బీర్ పలికేవారు మరియు ప్రజలు అలా ఎందుకు పలకటం లేదని ఆశ్చర్యం వ్యక్తం చేసేవారని నమోదు చేయబడింది. ఆయన ప్రజలను ఇలా ప్రశ్నించేవారు, 'ఎందుకు మీరు తక్బీరు పలకటం లేదు?'. ఇబ్నె షిహాబ్ అల్ జుహ్రీ ఇలా పలికారు, 'తమ ఇళ్ళు వదిలిన సమయం

---

[25] . ఇర్వా, 2/121

నుండి ఇమాం (ఈద్గాహ్) లోపలికి వచ్చే వరకు ప్రజలు తక్బీర్ పలికేవారు.'

ఈదుల్ ఫిత్ర్ దినమున తక్బీర్ పలికే సమయం పండుగ రాత్రి నుండి ప్రారంభమై, ఇమాం ఈద్గాహ్ కు వచ్చి ఈద్ నమాజు ప్రారంభించే వరకు ఉంటుంది.

## తక్బీర్ పలుకులు

తష్రీక్ దినాలలో ఇబ్నె మస్ఊద్ రదియల్లాహు అన్హు ఇలా తక్బీర్ పలికేవారని అల్ ముసన్నఫ్ లో ఇబ్నె అబీ షైబహ్ నమోదు చేసారు:

الله أكبر، الله أكبر، لا إله إلا الله. والله أكبر، الله أكبر ولله الحمد

అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, లా ఇలాహ ఇల్లల్లాహ్, వ అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్ వ లిల్లాహిల్ హమ్ద్.

అల్లాహ్ మహోన్నతుడు, అల్లాహ్ మహోన్నతుడు, అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యుడెవరూ లేరు, అల్లాహ్ మహోన్నతుడు, అల్లాహ్ మహోన్నతుడు, సకల కృతజ్ఞతలు, ప్రశంసలు అల్లాహ్ కే.
ఇబ్నె అబీ షైబహ్ మరో చోట ఇదే పరంపర (ఇస్నాద్) తో 'అల్లాహు అక్బర్' పదాలను మూడు సార్లు రిపీట్ చేస్తూ నమోదు చేసారు.

ఇబ్నె మస్ఊద్ రదియల్లాహు అన్హు ఇలా పలికినట్లుగా అల్ ముహామిలీ కూడా నమోదు చేసారు:

الله أكبر كبيرا، الله أكبر كبيرا، الله أكبر وأُجلُّ، الله أكبر ولله الحمد

అల్లాహు అక్బరు కబీరా, అల్లాహు అక్బరు కబీరా, అల్లాహు అక్బరు వ ఉజల్లు, అల్లాహు అక్బరు వ లిల్లాహిల్ హమ్ ద్.

అల్లాహ్ అందరి కంటే మహోన్నతుడు, అల్లాహ్ అందరి కంటే మహోన్నతుడు, అల్లాహ్ మహోన్నతుడు మరియు అత్యంత ఘనమైనవాడు మరియు సకల కృతజ్ఞతలు, ప్రశంసలు అల్లాహ్ కే.[26]

## పరస్పరం అభినందించుకోవటం

ఈద్ సందర్భంగా ప్రజలు ఎలాంటి పలుకులతోనైనా సరే పరస్పరం అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలుపుకోవచ్చు. ఉదాహరణకు, ఒకరికొకరు ఇలా అభినందించు కోవచ్చు, "తఖబ్బలల్లాహు మిన్నా వ మిన్కుమ్ (అల్లాహ్ మా నుండి స్వీకరించుగాక మరియు మీ నుండి కూడా)", "ఈద్ ముబారక్ (పండుగ శుభాకాంక్షలు)" లేక ఇలాంటి ఇతర అనుమతించబడిన అభినందనలు.

---

[26]. ఇర్వా, 3/126

జుబైర్ ఇబ్నె నుఫైర్ ఇలా పలికారు:

"ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ప్రజలు ఈద్ రోజుల పరస్పరం కలిసినపుడు, ఇలా అభినందించుకునేవారు: تقبّل الله منّا و منكم తఖబ్బలల్లాహు మిన్నా వ మింకుమ్ - అల్లాహ్ మా నుండి స్వీకరించు గాక మరియు మీ నుండి కూడా"[27]

పరస్పరం ఈద్ శుభాకాంక్షలు తెలుపుకునే ఆచారం సహాబాల కాలంలో అందరికీ తెలిసినదే. ఇమాం అహ్మద్ మరియు ఇతర పండితులు దీనిని అనుమతించారు. శుభ సందర్భాలలో ప్రజలను అభినందించడమనేది అనుమతించబడిందని సూచించే ఉల్లేఖనలు నమోదు చేయబడి ఉన్నాయి. ఏదైనా మంచి జరిగినపుడు సహాబాలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకునేవారు. ఉదాహరణకు ఒక వ్యక్తి యొక్క ప్రాయశ్చితాన్ని అల్లాహ్ స్వీకరించిన సందర్భం. (ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిలో ఒకరికి తెలిపినట్లుగా).

ఈ విధంగా పరస్పరం అభినందించుకోవడమనేది అత్యుత్తమ సత్ ప్రవర్తనకు చెందినది అనడంలో మరియు ముస్లింలలోని అత్యుత్తమ సామాజిక సుగుణాలలో ఒకటని అనడంలో ఎలాంటి సందేహమూ లేదు.

---

[27] . ఇబ్నె హాజర్. దీని ఇస్నాద్ హాసన్. ఫత్ హ్ 2/446

ఇమాం అహ్మద్ (ర) తెలిపినట్లు ఇతరులు మీకు ఈద్ శుభాకాంక్షలు తెలిపినపుడు, వాటికి బదులు పలుకటమనేది మరియు ఒకవేళ ఏమీ పలుకకపోతే నిశ్శబ్దంగా ఉండటమనేది ఎవరైనా పాటించగలిగే కనీస మర్యాద: "ఒకవేళ ఎవరైనా నాకు శుభాకాంక్షలు తెలిపితే, నేను వారి అభినందనలకు బదులు పలుకుతాను, కానీ స్వయంగా నేను ముందుగా వారిని అభినందించను."

## ఈద్ దినమున వీలయినంత ఉత్తమంగా కనబడేందుకు ప్రయత్నించడం

అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ రదియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు:

"మార్కెటులో అమ్మకానికి ఉంచబడిన ఒక సిల్క్ జుబ్బాను ఉమర్ ఎంచుకుని, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుకు వచ్చి, ఆయనతో ఇలా పలికారు, 'ఓ రసూలుల్లాహ్! దీనిని కొనుక్కోండి, ఈద్ దినమున మరియు దౌత్యబృందాలు వచ్చినపుడు ధరించండి'. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా బదులు పలికారు, 'పరలోకంలో ఎలాంటి భాగమూ (పుణ్యాలూ) లేని వారికి చెందిన వస్త్రం ఇది.' "[28]

[28] . అల్ బుఖారీ, ౯౪౮

తమకు వీలయినంతలో మంచిగా కనబడటానికి ప్రయత్నించాలనే ఉమర్ రదియల్లాహు అన్హు ఆలోచనను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆమోదించారు. కానీ, ఈ జుబ్బాను కొనుగోలు చేయాలనే ఆలోచనను సిల్క్ తో తయారు చేయబడటం వలన పూర్తిగా తిరస్కరించారు మరియు ఆక్షేపించారు.

జాబిర్ రదియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు:

"ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ఒక జుబ్బా ఉండేది. దానిని ఆయన ఈద్ దినాలలో మరియు శుక్రవారం రోజున ధరించేవారు."[29]
ఈద్ దినమున ఇబ్నె ఉమర్ రదియల్లాహు అన్హుమా తన వద్ద నున్న వాటిలో నుండి మంచి దుస్తులు ధరించేవారని, కాబట్టి ఈద్ నమాజు కొరకు బయటికి వచ్చినపుడు పురుషులు తమ వద్ద నున్న వాటిలో నుండి మంచి దుస్తులు ధరించాలని అల్ బైహఖీ తెలిపారు.

దీనికి భిన్నంగా ఈద్ నమాజు కొరకు బయలు దేరినపుడు, మహిళలు అలంకరణలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే మహ్రామ్[30] కాని వ్యక్తుల ఎదుట వారు తమ అలంకరణలను చూపటం నిషిద్ధం. ఇంటి నుండి బయటికి వెళ్ళదలిచిన మహిళలు అత్తరు వంటి సుగంధ ద్రవ్యాలు

---

[29] . సహీహ్ ఇబ్నె ఖుజైమహ్, ౧౭౬౩

[30] . మహ్రామ్ (వివాహం జరగని బంధుత్వం) అంటే బంధుత్వ దగ్గరితనం వలన పెళ్ళి కొరకు పూర్తిగా నిషేధించబడిన సంబంధం. (ఎడిటర్)

పూసుకోవటం మరియు మగవారి ఎదుట రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించడం నిషిద్ధం. ఎందుకంటే ఆమె బయటికి (ఈద్గాహ్ కు) వెళ్ళుతున్న ముఖ్యోద్దేశం కేవలం అల్లాహ్ యొక్క ఆరాధనయే కదా! మరి, బిగువుగా ఉండే, తళతళలాడే మరియు చూపులనే ఇట్టే ఆకర్షించే ఆకర్షణీయమైన దుస్తులను ధరించడం లేక అత్తరు వంటి సుగంధ ద్రవ్యాలు పూసుకోవడం వంటి పనుల ద్వారా తను ఆరాధించడానికి ఈద్గాహ్ కు వచ్చిన ఆ అల్లాహ్ యొక్క ఆదేశాలను వ్యతిరేకిస్తూ, ఆయనకు అవిధేయత చూపడమనేది ఒక విశ్వాసురాలైన మహిళ చేయదగునని మీరు భావించగలరా?

## శ్రద్ధగా ఈద్ ఖుత్బాహ్ వినడం గురించిన ధర్మాదేశం

అల్ కాఫీ అనే తన పుస్తకంలో ఇబ్నె ఖుదామహ్ (రహిమహుల్లాహ్) ఇలా తెలిపారు (పే.౨౩౪):

“ఇమాం (నమాజు చివరిలో) సలాం పలికిన తర్వాత, జుమా ఖుత్బాహ్ లలో మాదిరిగా రెండు భాగాలలో అతను ఖుత్బాహ్ ప్రసంగం చేయవలసి ఉంటుంది. ఎందుకంటే, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలాగే చేసినారు. ఇది (ఈద్ ఖుత్బహ్) జుమా ఖుత్బాహ్ కంటే నాలుగు విషయాలలో భిన్నంగా ఉంటుంది .... నాలుగో విషయం ఏమిటంటే, దీనిని వినడం సున్నతే గాని తప్పని సరి విధి (వాజిబ్) కాదు. ఎందుకంటే అబ్దుల్లాహ్ ఇబ్నె అల్ సాయిబ్ (ర) ఇలా

పలికినట్లుగా నమోదు చేయబడింది: 'నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు ఈద్ లో పాల్గొన్నాను. మరియు (ఈద్) నమాజు పూర్తి చేసిన తర్వాత ఆయన ఇలా ప్రకటించారు, 'మేము ఖుత్బాహ్ ప్రసంగం ఇవ్వబోతున్నాము. కాబట్టి ఎవరైతే ఖుత్బాహ్ (వినడం) కొరకు కూర్చోదలుచుకున్నారో, వారు కూర్చోవాలి. మరియు ఎవరైతే వదిలి వెళ్ళదలుచుకున్నారో, అతను వెళ్ళిపోవచ్చు '[31] ' ".

అల్ మజ్మూఅ షరహ్ అల్ ముహద్దబ్ (పే. ౨౩) అనే తన పుస్తకంలో అన్నవవీ (ర) ఇలా పేర్కొన్నారు:

"ఖుత్బాహ్ మరియు దానిని వినడం ఈద్ నమాజులోని ప్రధాన షరతు కాకపోయినా సరే, ఖుత్బాహ్ ప్రసంగం వినడం ప్రజల కొరకు ముస్తహబ్ (ఉత్తమం). అయితే అల్ షాఫయీ (ర) ఇలా అన్నారు, 'ఎవరైనా ఈద్ యొక్క ఖుత్బాహ్ ప్రసంగం వినకపోవడాన్ని, గ్రహణం సమయంలో నమాజు జరుగుతున్నపుడు, వర్షం కోసం నమాజు జరుగుతున్నపుడు లేదా హజ్ సమయంలో (ఖుత్బహ్ ప్రసంగం ఇవ్వబడుతున్నపుడు), ఈ ఖుత్బహ్ ప్రసంగాల సమయంలో మాట్లాడటం లేక వదిలి వెళ్ళడం మొదలైన వాటిని నేను ఇష్టపడను. కానీ, అతను ఆ నమాజు రిపీట్ చేయవలసిన అవసరం లేదు.' "

---

[31] . ఇర్వా అల్ గలీల్ 3/96

అల్ షరహ్ అల్ ముంటీ అలా జాద్ అల్ ముస్తఖ్నీ (5/192) లో ఇబ్నె ఉథైమీన్ (ర) ఇలా పలికారు,

" రెండు ఖుత్బాహ్ ల వలే అనే (ఇబ్నె ఖుదామహ్) పదాల అర్థం ఏమిటంటే, దీనిలో భేదాభిప్రాయాలున్నా, మేము పైన పేర్కొన్నట్లుగా అతను (ఇమాం) రెండు ఖుత్బాహ్ లు ఇవ్వ వలసి ఉంది. జుమా ఖుత్బాహ్ యొక్క ధర్మాదేశాలే ఈద్ ఖుత్బాహ్ పైనా వర్తిస్తాయి – ప్రసంగ సమయంలో మాట్లాడటం కూడా నిషిద్ధమనే ఆదేశంతో సహా. అయితే, దానిలో (ఈద్ ఖుత్బాహ్ లో) పాల్గొనడం తప్పని సరి (వాజిబ్) కాదు. జుమా ఖుత్బాహ్ లో పాల్గొనడం తప్పని సరి (వాజిబ్). ఎందుకంటే, అల్లాహ్ యొక్క ప్రకటన ఇలా ఉంది,

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓاْ إِذَا نُودِيَ لِلصَّلَوٰةِ مِن يَوۡمِ ٱلۡجُمُعَةِ فَٱسۡعَوۡاْ إِلَىٰ ذِكۡرِ ٱللَّهِ وَذَرُواْ ٱلۡبَيۡعَۚ ................ ﴾ [الجمعة: ٩]

ఓ విశ్వసించిన ప్రజలారా! జుమా రోజున నమాజు కొరకు పిలుపు ఇవ్వబడినపుడు, అల్లాహ్ యొక్క ధ్యానం చేయడానికి రండి మరియు వ్యాపారాన్ని వదిలి పెట్టండి." 62:9

ఈద్ ఖుత్బాహ్ ప్రసంగంలో హాజరవటం తప్పని సరి (వాజిబ్) కాదు మరియు దానిని వదిలి వెళ్ళడానికి అనుమతి ఉంది. కానీ, ఒకవేళ (ఖుత్బాహ్ వినుట కొరకు) కూర్చుంటే, అతను ఎవరితోనూ

మాట్లాడకూడదు. 'రెండు జుమా ఖుత్బాహ్ ప్రసంగాల వలే' అని అన్నపుడు, గ్రంథకర్త ఈ విషయాన్నే సూచిస్తున్నాడు.' "

ఒక పండితుడు ఇలా అన్నారు: "ఈద్ ఖుత్బాహ్ ప్రసంగం వినడం తప్పనిసరి (వాజిబ్) కాదు. ఎందుకంటే ఒకవేళ దానిలో హాజరు కావటం మరియు వినడం తప్పని సరి అయినట్లయితే, అక్కడి నుండి వెళ్ళడమనేది నిషిద్ధమయ్యేది. కాబట్టి, దానిని వదిలి వెళ్ళడానికి అనుమతి ఉండటం వలన దానిని వినడం తప్పని సరి (వాజిబ్) కాదు."

ఒకవేళ మీ మాటలు శ్రద్ధగా వింటున్న వారికి డిస్టర్బు చేస్తున్నట్లయితే,అలా మాట్లాడు కోవటం నిషిద్ధం. దీనికి కారణం ఇతరులకు ఇబ్బంది కలగడమే గానీ వినకపోవడం కాదు. దీని ఆధారంగా, ఒకవేళ ఎవరి వద్దనైనా ఏదైనా పుస్తకం ఉంటే, ఇమాం ఈద్ ఖుత్బాహ్ ఇస్తున్న సమయంలో, దానిని చదువుకోవడానికి అతనికి అనుమతి ఉంది. ఎందుకంటే, అలా చదువడమనేది ఎవరినీ డిస్టర్బు చేయడం లేదు. కానీ, ఈ గ్రంథకర్త అనుసరించే మస్హబ్ ప్రకారం, ఒకవేళ ఎవరైనా అక్కడ హాజరై ఉంటే, అతనిపై ఖుత్బాహ్ ప్రసంగం వినడమనేది తప్పని సరి.

## వేర్వేరు దారులు ఎంచుకోవడం

ఈద్ దినమున ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన దారులను (ఈద్గాహ్ కు వెళ్ళే దారి మరియు వచ్చే దారిని) మార్చేవారని జాబిర్ ఇబ్నె అబ్దుల్లాహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖించారు.[32]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలినడకన బయటికి (ఈద్గాహ్ కు) వెళ్ళేవారని మరియు అదాన్ లేక ఇఖామత్ పిలుపు లేకుండానే నమాజు చదివించేవారని, తర్వాత వేరే మార్గం ద్వారా కాలినడకన వాపసు వచ్చేవారని నమోదు చేయబడింది. అంతిమ దినమున ఆ రెండు మార్గాలూ ఆయన తరుఫున సాక్ష్యం ఇస్తాయనే ఆశతో ఆయనిలా చేసేవారు. ఎందుకంటే ఆ దినమున భూమి తనపై జరిగిన ప్రతి దాని గురించి మాట్లాడుతుంది - అది మంచి అయినా / చెడు అయినా. ఇరు మార్గాల్లో ఇస్లాం యొక్క చిహ్నాల మరియు రీతుల ప్రదర్శన కోసం, అల్లాహ్ యొక్క ధ్యానాన్ని ఎలుగెత్తి చాటడం కోసం, కపటులను మరియు యూదులను చికాకు పెట్టడం కోసం మరియు తనతో పాటు ఉన్న ప్రజల సంఖ్యతో వారిలో భయం పాదుకునేలా చేయడం కోసం, ఫత్వాలు జారీ చేయడం ద్వారా ప్రజల అవసరాలు తీర్చటం కోసం, వారికి బోధన చేయటం కోసం మరియు వారు అనుసరించేలా ఉపమానం నెలకొల్పటం కోసం, అక్కరగలవారికి ధర్మం చేయటం కోసం, తన బంధువులను దర్శించడం కోసం మరియు

[32]. అల్ బుఖారీ, ౯౮౬

రక్తసంబంధాన్ని బలపర్చడం కోసం ఇలా చేయబడినదని కూడా చెప్పబడింది.

## తప్పులు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం

"ఎవరైతే ఈద్ దినానికి ముందు రాత్రి మేల్కొని ఉండి నమాజులు చేస్తారో, అలాంటి వ్యక్తి హృదయం, హృదయాలు చనిపోయే దినమున చనిపోదు" అనే అప్రామాణికమైన హదీథును పేర్కొంటూ, కొందరు ప్రజలు ఈద్ దినం ముందు రాత్రి మేల్కొని, నమాజులు చేయాలని భావిస్తారు. ఈ హదీథు రెండు ఇస్నాదుల (ఉల్లేఖకుల పరంపరల) ద్వారా నమోదు చేయబడింది, వాటిలో ఒకటి బలహీనమైనది (దయీఫ్) మరియు రెండోది మరీ బలహీనమైనది (మరింత దయీఫ్). రాత్రంతా మేల్కొని, నమాజులు చేయడం కోసం ఈద్ ముందు రాత్రిని ప్రత్యేకంగా కేటాయించమని ఇస్లాం ధర్మం మనకు చెప్పలేదు. ఒకవేళ ఎవరికైనా ప్రతి రోజు రాత్రిపూట మేల్కొని, ఖియాముల్లైల్ నమాజులు చేసే అలవాటుంటే, ఈద్ ముందు రాత్రి కూడా వారు అలా చేయడంలో తప్పు లేదు.

కొన్ని ఈద్గాహ్ లలో, రోడ్డులపై స్త్రీపురుషులు చెట్టాపట్టాలేసుకుని తిరగటం: మామూలు మస్జిదులలోనే కాదు, అత్యంత పవిత్రమైన అల్ మస్జిద్ అల్ హరమ్ (మక్కా)లో కూడా ఇలా జరగటమనేది ఒక దయనీయ స్థితి. అనేక మంది మహిళలు – అల్లాహ్ వారికి

మార్గదర్శకత్వం చూపుగాక – పరదా లేకుండా బయటికి వెళ్ళటం, రకరకాల మేకప్పులలో అలంకరించుకోవడం, తమ సౌందర్యాలను బహిర్గతం చేయడం మొదలైనవి మస్జిదులు బాగా కిక్కిరిసి ఉన్నపుడు ఇలాంటి పరిస్థితి వలన జరిగే అనర్థాలు చాలా ఘోరమైనవి. కాబట్టి, ఈద్ నమాజు నిర్వాహకులు స్త్రీల కొరకు ప్రత్యేక దారులు మరియు ద్వారాలు పెట్టి, పురుషులను వెంటనే బయటికి వెళ్ళనీయకుండా, స్త్రీలు బయటికి వెళ్ళే వరకు పురుషులను అక్కడే ఆపి ఉంచడం ద్వారా తమ బాధ్యతలను మంచిగా నిర్వర్తించగలరు.

పాటలు పాడటం మరియు ఇతర వృధా వినోద కాలక్షేపాలు చేయడం కొరకు కొంతమంది ప్రజలు ఈద్ దినమున గుమిగూడతారు – ఇస్లాంలో ఇలా చేయడం అనుమతించబడలేదు.

రమదాన్ మాసం పూర్తయిందని, ఇక వారు ఉపవాసాలు పాటించనక్కరలేదని కొందరు ప్రజలు ఈద్ పండుగ చేసుకుంటారు. ఇది ఒక పొరపాటు. ఉపవాసాల రమదాన్ నెలను పూర్తి చేయడంలో అల్లాహ్ తమకు సహాయ పడటం వలన విశ్వాసులు ఈద్ పండుగ జరుగుకుంటారే గానీ, కొందరు అతి భారంగా భావించే ఉపవాసాలు పూర్తయ్యాయని కాదు.

మన ఆరాధనలను మరియు మన పశ్చాత్తాపాన్ని స్వీకరించమని మనం అల్లాహ్ ను వేడుకుందాము. అల్లాహ్ తన దీవెనలను ప్రవక్త

సల్లల్లాహు అలైహి వసల్లంపై, ఆయన కుటుంబీకులపై మరియు ఆయన సహచరులపై కురిపించుగాక.

(*) గమనిక: ఈ పుస్తకంలోని అన్ని ఖుర్ఆన్ ఆయతులు – వాటి భావాల అనువాదాలు మాత్రమే.